క్లుప్తంగా

తహసీల్దార్‌గా లక్ష్మీరాజయ్య



వెంకటాపురం(కె): వెంకటాపురం తహసీల్దార్‌గా లక్ష్మీరాజయ్య శుక్రవారం బాధ్యతలను స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వహించిన వీరభద్ర ప్రసాద్ బదిలీపై వెళ్లడంతో కలెక్టరేట్‌లో విధులు నిర్వహిస్తున్న లక్ష్మీరాజయ్యను నియమించారు.

రక్తదాన శిబిరం



ములుగు: కార్గిల్ విజయ్ దివస్‌లో భాగంగా జిల్లాకేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం డీఆర్డీఓ శ్రీనివాస్‌కుమార్ ఆధ్వర్యంలో మెగారక్తదాన శిబిరం నిర్వహించారు. ములుగు ఏరియా ఆస్పత్రి, రెడ్ క్రాస్ బ్లడ్‌బ్యాంక్ తరుపున సుమారు 80 యూనిట్లను సేకరించారు. ఇందులో భాగంగా డీఎంహెచ్ఓ డాక్టర్ అల్లెం అప్పయ్య సమక్షంలో కలెక్టరేట్ కార్యాలయ సూపరింటెండెంట్ అల్లం రాజ్‌కుమార్, ఇతర జిల్లా అధికారులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎండీపీఓ రామకృష్ణ, ఎంపీఓ రహీమోద్దీన్, ఈఓ పెంట రఘు, తదితరులు పాల్గొన్నారు.

వర్షానికి కూలిన ఇల్లు



కన్నాయిగూడెం: కురుస్తున్న వర్షాలకు మండలంలోని సింగారంలో వావిలాల పోతురాజుకు చెందిన ఇల్లు శుక్రవారం కూలి నేలమట్టమైంది. ఇల్లు కూలడంతో నిల్వ నీడలేదని ప్రభుత్వం, దాతలు ఆదుకోవాలని బాధితుడు కోరుతున్నాడు.

108 వాహనం తనిఖీ



వెంకటాపురం(కె): మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రి ఆవరణలో శుక్రవారం 108 వాహనాన్ని 108 జిల్లా ఇన్‌చార్జ్ చంద్రశేఖర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన రికార్డులను పరిశీలించి అంబులెన్స్ నిర్వహణ, కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో 108 సిబ్బంది బద్ది రాజ్ కుమార్, పైలెట్ నదీర్ తదితరులు ఉన్నారు.

టార్పాలిన్ అందజేత



ఏటూరునాగారం: మండలంలోని ఎక్కెల అంగన్‌వాడీ భవనం వర్షానికి కురుస్తూ చిన్నారులు, టీచర్ ఇబ్బంది పడుతున్నారు. దీంతో వారికి మనం వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపకుడు, ప్రధాన కార్యదర్శి చౌలం శ్రీనివాస్ శుక్రవారం అంగన్‌వాడీ టీచర్ ఇర్ప అన్నపూర్ణకు టార్పాలిన్‌ను అందజేశారు. పిల్లలకు ఇబ్బంది కలగకుండా తగు ఏర్పాట్లు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టీహెచ్ఆర్ చిరంజీవులు, చౌలం గాయత్రి, చౌలం వికాస్ పాల్గొన్నారు.

నియామకం



వెంకటాపురం(కె): మండల కేంద్రంలోని ఆర్అండ్‌బీ అతిథి గృహం ఆవరణంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు, ఉపాధ్యక్షులను శుక్రవారం ఏకగ్రీవంగా నియమించారు. మండల యూత్ అధ్యక్షుడిగా చిట్టెం సాయి, ఉపాధ్యక్షుడిగా గార్లపాటి క్రాంతి కుమార్‌ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ అధ్యక్షుడు చిడెం మోహనరావు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సైయ్యద్ హుస్సేన్, బాలసాని వేణు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చిడెం శివ, మన్నెం సునీల్, పిల్లారి శెట్టి మురళి, గార్లపాటి రవి, ధనపనేని శివ తదితరులు ఉన్నారు.

పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యం



మంగపేట: పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యాధికారి వైశాలి



వాజేడు: పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

మంగపేట: పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యంగా ఉంటామని మంగపేట పీహెచ్‌సీ వైద్యాధికారి వైశాలి అన్నారు. మండలంలోని కొత్తూరుమొట్లగూడెం పంచాయతీ పరిధిలోని తొండ్యాలలక్ష్మీపురంలో వైద్యాధికారి వైశాలి ఆధ్వర్యంలో శుక్రవారం వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని 35 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. జ్వరంతో బాధపడుతున్న 13 మంది నుంచి రక్త నమూనాలు సేకరించి ర్యాపిడ్ ఫీవర్ పరీక్షలు నిర్వహించి మందులను అందచేశారు. సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. సూపర్‌వైజర్ శారద, ఏఎన్ఎం జయ, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

నర్సింహాసాగర్‌లో..

మండలంలోని వాడగూడెంలో చుంచుపల్లి వైద్యాధికారి యమున ఆధ్వర్యంలో శుక్రవారం వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు సీజనల్ వ్యాధులు, వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. బీపీ, షుగర్ వ్యాధిగ్రస్తులతో పాటు 47 మంది వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. జ్వర పీడితుల నుంచి రక్త నమూనాలు సేకరించి పరీక్ష చేయగా మలేరియ నెగటీవ్‌గా తెలిందన్నారు. అనంతరం గ్రామంలో డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని గ్రామస్తులకు సూచించారు. కార్యక్రమంలో పీహెచ్ఎన్ రాంబాయి, ఏఎన్ఎం సారమ్మ, ఆశ కార్యకర్తలు నాగమణి, అనిత పాల్గొన్నారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

వాజేడు: ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని పేరూరు వైద్యాధికారి రాహిల్ అన్నారు. మండలంలోని పేరూరుపేటలో శుక్రవారం వైద్య శిబిరం నిర్వహించారు. 45 మందిని పరీక్షించి మందులను అందజేశారు. ఎక్కువగా కీళ్ల, కాళ్ల నొప్పులతో పాటు దగ్గు, జలుబు ఉన్నట్లు గుర్తించామని వైద్యాధికారి తెలిపారు. ఇంటి పరిసరాలను, ఇంటిని శుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు సూచించారు. వైద్యశిబిరంలో సంగీత, శకుంతల, శ్రీను, తదితరులు ఉన్నారు.



మంగపేట: వాడగూడెంలో..

విజృంభిస్తున్న సీజనల్ వ్యాధులు



ప్రభుత్వ ఆస్పత్రిలో జ్వర పీడితులు

వెంకటాపురం(కె): మండలంలో రోజు రోజుకు సీజనల్ వ్యాధులు విజృంభిస్తున్నాయి. జ్వరాల బారిన పడుతున్న వారి సంఖ్య క్రమంగా పెరుగుతుంది. గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు సక్రమంగా నిర్వహించక పోవటంతో గ్రామాల్లో చెత్తాచెదారం పేరుకుపోయి దోమలకు ఆవాసాలుగా మారాయి. దీంతో ప్రజలు దోమల బారిన పడి రోగాలకు గురవుతున్నారు. మండల కేంద్రంలో పాటు గ్రామాల్లో ప్రజలు జ్వరాల బారిన పడి ఇబ్బందులు పడుతున్నారు. ప్రతీ రోజు ప్రభుత్వ వైద్యశాలకు సుమారు 200 మందికి పైగా రోగులు వచ్చి పరీక్షలు చేయించుకుంటున్నారు. జ్వర పీడితులు పెరగటంతో ఆస్పత్రిలోని బెడ్స్ కాళీగా లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.



చికిత్స చేస్తున్న వైద్యులు

జ్వరంతో వ్యక్తి మృతి

వెంకటాపురం(కె) మండల పరిధిలోని రాచపల్లి గ్రామంలో జ్వరంతో వ్యక్తి మృతి చెందిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. గ్రామస్తుల కథనం ప్రకారం సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. రాచపల్లి గ్రామానికి చెందిన వాసం వెంకటేష్(31) మూడు రోజులుగా జ్వరంతో బాధపడుతున్నాడని తెలిపారు. కాగా వెంకటాపురం ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స నిర్వహించారు. జ్వరం తగ్గక పోవటంతో మెరుగైన వైద్య కోసం భద్రాచలం వైద్యశాలకు తీసుకెళ్లగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు.

విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ



విద్యార్థులకు నోట్ బుక్స్ అందజేస్తున్న గఫార్ ఖాన్

మంగపేట: మండల కేంద్రంలోని ఎక్కటి సరోజిని శేషారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న నిరుపేద విద్యార్థులకు మండల కేంద్రానికి చెందిన హబీబ్ మెడికల్ షాపు యజమాని గఫార్ ఖాన్ శుక్రవారం నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. పేద విద్యార్థులకు ప్రతీ ఏటా తనవంతు సాయంగా నోటు పుస్తకాలను అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వెంకటయ్య, అధ్యాపకులు రేణుకాదేవి, జ్యోతిర్మయి, సంతోష్‌కుమార్, లక్ష్మణ్, అనిల్‌కుమార్, రవీంద్ర నాయక్, శ్రీనివాస్, చిరంజీవి, రాజు, వైష్ణవి, వందన తదితరులు పాల్గొన్నారు.

ఫీవర్ సర్వే నిర్వహించాలి



మాట్లాడుతున్న ఎంపీడీఓ శ్రీకాంత్‌నాయుడు

మంగపేట: జ్వరాలను అరికట్టేందుకు గ్రామాల్లో ప్రత్యేక వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి ఇంటింటి ఫీవర్ సర్వే నిర్వహించాలని ఎంపీడీఓ శ్రీకాంత్ నాయుడు అన్నారు. మండలంలోని మంగపేట, చుంచుపల్లి, బ్రాహ్మణపల్లి పీహెచ్‌సీల వైద్యాధికారి, సిబ్బందితో జ్వరాలపై శుక్రవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. గ్రామాల వారిగా జ్వర పీడితులు ఉన్న గ్రామాల్లో ప్రత్యేక ఫీవర్ సర్వే నిర్వహించి వైద్య శిబిరాలను ఏర్పాటు చేసేందుకు ప్రత్యేక టీంలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సమావేశంలో వైద్యాధికారి వైశాలి, యమున, నిఖిల్‌కుమార్ రాంబాయి తదితరులు పాల్గొన్నారు.

గాలులతో విరిగిపడిన చెట్టుకొమ్మ



లక్ష్మీపురం వద్ద విరిగిపడిన చెట్టు



చికిత్స పొందుతున్న పైలెట్ రషీద్

- 108 అంబులెన్స్ పైలెట్‌కు తీవ్ర గాయాలు

వెంకటాపురం(ఎం): ఈదురుగాలులకు మండలంలోని లక్ష్మీపురం వద్ద (రామప్ప రహదారిలో) శుక్రవారం చెట్టు కొమ్మ విరిగి పడడంతో 108 అంబులెన్స్ పైలెట్ మహ్మద్ రషీద్‌కు తీవ్ర గాయాలయ్యాయి. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం.. ములుగుకు చెందిన రషీద్ గణపురం మండలంలో 108 అంబులెన్స్ పైలెట్‌గా విధులు నిర్వహించేందుకు ద్విచక్రవాహనంపై ములుగు నుంచి గణపురం వైపు వెళ్తున్నాడు. ఈ క్రమంలో బలమైన ఈదురుగాలులకు లక్ష్మీపురం వద్ద చెట్టుకొమ్మ విరిగి ద్విచక్రవాహనంపై వెళ్తున్న రషీద్‌పై పడింది. దీంతో రషీద్ తలకు తీవ్ర గాయాలు కాగా స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న ఎస్సై జక్కుల సతీష్ గాయపడిన రషీద్‌ను చికిత్స నిమిత్తం ములుగు ఆస్పత్రికి తరలించారు.

రక్తదానం మరొకరికి ప్రాణదానం

ములుగు: రక్తదానం మరొకరికి ప్రాణదానం అని రాష్ట్ర యూత్ కార్యదర్శి, మహబూబాబాద్ పార్లమెంట్ అధ్యక్షుడు ధనసరి సూర్య అన్నారు. తన పుట్టిన రోజు సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మండలంలోని ఇంచర్ల సమీపంలోని ఎంఆర్ గార్డెన్‌లో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా సుమారు 60 మంది రక్త దానం చేయగా సూర్య వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ , పార్టీ రాష్ట్ర, జిల్లా బ్లాక్, మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

'చలో హైదరాబాద్'ను విజయవంతం చేయాలి



వినతిపత్రం అందజేస్తున్న రాజకుమారి

ములుగు రూరల్: మధ్యాహ్న భోజనం పథకం కార్మికుల సమస్యలపై ఈ నెల 31న హైదరాబాద్‌లో నిర్వహించనున్న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఐటీయూసీ అనుబంధం (మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్) జిల్లా అధ్యక్షురాలు గున్నాల రాజకుమారి అన్నారు. ఈ మేరకు శుక్రవారం విద్యాశాఖ కార్యాలయ సూపరింటెండెంట్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వంట కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, పెండింగ్ బిల్లులు చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో వంట కార్మిక సంఘం నాయకురాలు ఆసరి లక్ష్మీ, కమల, రాధ, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు బండి నర్సయ్య, ముత్యాల రాజు, కొమురయ్య, శ్యాంసుందర్, శ్రీనివాస్, రాజేందర్ పాల్గొన్నారు.

మంగపేటలో..



వినతిపత్రం అందజేస్తున్న సిబ్బంది

మంగపేట: తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వంట కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 31న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని తలపెట్టినట్లు మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు ఫర్వీనా అన్నారు. ఈనెల ఒకటిన మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం వండలేమని ముందస్తు సమాచారం నిమిత్తం ఏఈఓ కార్యాలయంలో శుక్రవారం వినతిపత్రం అందజేశారు. చలో హైదరాబాద్‌ను విజయవంతం చేయాలని భోజన సిబ్బందికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ కార్యదర్శి భారతి, ఉపాధ్యక్షురాలు రాజకుమారి, షఫియా, అఖిల, రాజకుమారి, సంపూర్ణ, రమాదేవి, సుధా, సమ్మక్క పాల్గొన్నారు.

రైతులకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట

ములుగు రూరల్: కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో రైతులకు పెద్దపీట వేసిందని కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు గొల్లపల్లి రాజేందర్‌గౌడ్ అన్నారు. శుక్రవారం మండలంలోని ఇంచర్ల ఎంఆర్ గార్డెన్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర బడ్జెట్‌లో ఎన్నడు లేని విధంగా 25 శాతం నిధులు వ్యవసాయానికి కేటాయించడం హర్షించదగిన విషమని అన్నారు. గత ప్రభుత్వం రుణమాఫీకి బడ్జెట్ కేటాయించి ఖర్చు చేయలేదని అన్నారు. ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీ మేరకు ధాన్యానికి రూ.500 బోనస్ ప్రకటించినందుకు సీఎం రేవంత్‌రెడ్డి, ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్క, మంత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రాజేందర్‌గౌడ్

మామపై కత్తితో దాడిచేసిన అల్లుడు

వెంకటాపురం(ఎం): మామపై అల్లుడు కత్తితో దాడి చేసిన సంఘటన మండలంలోని కేశవపురంలో గురువారం రాత్రి చోటుచేసుకుంది. ఎస్సై జక్కుల సతీశ్ తెలిపిన వివరాల ప్రకారం.. కేశవపురం గ్రామానికి చెందిన ఆనందం నారాయణ కూతురు లహరిని అదే గ్రామానికి చెందిన గాదె కర్ణాకర్ 2015లో ప్రేమించి కులాంతర వివాహం చేసుకున్నాడు. వీరి దాంపత్య జీవితంలో ఒక బాబు జన్మించారు. భార్య భర్త మధ్య తగాదాలు ప్రారంభం కావడంతో లహరి 2019లో వెంకటాపురం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కర్ణాకర్‌పై కేసు నమోదు చేశారు. తనకు భర్త నుంచి మెయింటెనెన్స్ ఇప్పించాలని లహరి ములుగు కోర్టును ఆశ్రయించగా ప్రతి నెల రూ.4వేలు చెల్లించాలని గురువారం రోజున భర్త కర్ణాకర్‌ను కోర్టు ఆదేశించిందని ఎస్సై తెలిపారు. కేసు రాజీ పడకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారనే నెపంతో మామ నారాయణ ఇంటికి చేరుకున్న కర్ణాకర్ కూరగాయల కత్తితో మామపై దాడి చేశాడు. దీనితో నారాయణ నుదుటి పైన, తల ఎడమవైపు, భుజం పైన కత్తిపోట్లు పడగా కుటుంబసభ్యులు చికిత్స కోసం జిల్లా ఆస్పత్రికి తరలించారు. నారాయణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెల్లడించారు.



నారాయణను ఆస్పత్రికి తరలిస్తున్న కుటుంబ సభ్యులు

అసాంఘిక శక్తులపై అప్రమత్తంగా ఉండాలి



వెంకటాపురం(కె): మాట్లాడుతున్న ఎస్సై తిరుపతి రావు



వాజేడు: మాట్లాడుతున్న ఎస్సై గుర్రం కృష్ణప్రసాద్

వెంకటాపురం(కె): అసాంఘిక శక్తులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై కొప్పుల తిరుపతిరావు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని సీతరామ్‌పురం గ్రామంలో కార్డన్ సర్చ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో సమావేశం నిర్వహించి గ్రామంలో నెలకోని ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గ్రామంలో అపరిచిత వ్యక్తులు, అనుమానిత వ్యక్తులు ఎవరైన కనిపిస్తే తక్షణమే పోలీసులకు సమాచారం ఇవ్వాలని అన్నారు. సమాచారం ఇచ్చిన వ్యక్తులు వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. మండలంలో కురుస్తున్న భారీ వర్షాలకు వాగులు వంకలు పొంగి పొర్లుతున్నాయని ఎవరూ చెపల వేటకు వెళ్లవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో సీఆర్‌పీఎఫ్ సిబ్బంది, సివిల్ పోలీసులు తదితరులు ఉన్నారు.

అపరిచితులు వస్తే సమాచారం ఇవ్వండి

వాజేడు: మండల పరిధిలోని టేకులగూడెం గ్రామంలో శుక్రవారం పేరూరు ఎస్సై గుర్రం కృష్ణప్రసాద్ ఆధ్వర్యంలో కార్డన్ సెర్చ్ నిర్వహించారు. మావోయిస్టు వారోత్సవాలు జరుగుతున్న నేపథ్యంలో అనుమానితులు, అపరిచితులు గ్రామంలోకి వస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. వర్షాలు విస్తారంగా కురుస్తున్నందున గ్రామస్తులు ఎవరూ చేపల పట్టడానికి గోదావరికి, వాగులకు వెళ్లద్దని హెచ్చరించారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని చెప్పారు.

ఎండిన చెట్లను తొలగించాలి

ఏటూరునాగారం: ఎండిన చెటు, రోడ్ల వెంబడి పడిపోవడానికి సిద్ధంగా ఉన్న చెట్లను ఫారెస్ట్ అధికారులు తొలగించాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు దావూద్ తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. వర్షాకాలం ప్రారంభమైన నాటి నుంచి సుమారుగా 15 చెట్లు రోడ్లపై పడిపోయాయని అయినా ఫారెస్ట్ అధికారులకు కనీసం చీమ కుట్టినట్టు కూడా లేదని తెలిపారు. ఫారెస్ట్ అధికారులు పట్టించుకోకపోవడంతో మనుషుల ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఫారెస్ట్ అధికారుల నిర్లక్ష్యంతో రెండు రోజుల క్రితం చిన్నబోయినపల్లి గ్రామానికి చెందిన ఓ యువకుడు చెట్టు మీద పడి మృతి చెందాడన్నారు. రహదారి ఫోర్ వే రోడ్డు వెడల్పు జిల్లా కేంద్రం నుంచి ఏటూరునాగారం వరకు మంజూరైనప్పటికీ ఫారెస్ట్ అధికారుల నిబంధనలతో జరగడం లేదన్నారు. కేంద్ర, రాష్ట్ర దద్దమ్మ ప్రభుత్వాల వల్లనే అటవీ పరిధిలో రోడ్ల వెడల్పు కావడంలేదన్నారు.

గండి పూడ్చివేత



గండిని పూడ్చివేస్తున్న అధికారులు

వెంకటాపురం(ఎం): ఇటీవల కురిసిన వర్షాలకు మండల కేంద్ర శివారులోని ఈరప్పకుంట మత్తడి వద్ద గండిపడడంతో శుక్రవారం ప్రొక్లెయిన్ సహాయంతో పూడ్చివేసినట్లు ఐబీ డీఈ రవీందర్ రెడ్డి తెలిపారు. కుంటకు పడిన గండి పూడ్చాలని రైతులు తమ దృష్టికి తీసుకరావడంతో గండిని పూడ్చివేశామన్నారు.

బియ్యం అందజేత



బియ్యం అందజేస్తున్న అహ్మద్‌పాషా

ములుగు రూరల్: మండలంలోని కాశిందేవిపేట గ్రామానికి చెందిన గుండాల రవి అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబాన్ని మాజీ సర్పంచ్ ఎండి అహ్మద్‌పాషా శుక్రవారం పరామర్శించి 50 కేజీ బియ్యం, రూ.రెండు వేల నగదును అందజేశారు. ఆయన వెంట మర్రి ఐలుమల్లు, రమేశ్, సుధాకర్, రఘు, సంజీవయ్య, రాజయ్య, ప్రవీణ్, అనిల్ , రాములు ఉన్నారు.

ప్రకాశ్ యువతకు ఆదర్శం



ఏటూరునాగారం: అమ్మ నాన్న చిన్న వయసులోనే చనిపోయిన ఎక్కడ ధైర్యాన్ని కోల్పోకుండా అన్న దైనంపల్లి ప్రవీణ్ సహకారంతో ఎంతో కష్టపడి చదివి 2023–24 సంవత్సరంలో వచ్చిన పోలీస్ రిక్రూట్మెంట్ ఫలితాల్లో 121 మార్కులతో మండల కేంద్రానికి చెందిన దైనంపల్లి ప్రకాశ్ ఫైర్ సర్వీస్ లో పోలీస్ ఉద్యోగం సాధించాడు. శుక్రవారం ఫైర్ సర్వీస్ ట్రైనింగ్ ఇనిస్ట్యూట్ హైదరాబాద్‌లో సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో పాసింగ్ ఔట్ పరేడ్ నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా 480 మంది ఫైర్ సర్వీసెస్ పోలీస్ ఉద్యోగులు పాల్గొనగా అందులో ప్రకాశ్ ఉ న్నారు. కాగా, సొంత జిల్లాలోని ఫైర్ సర్వీసెస్ పోలీస్ స్టేషన్‌లో రిపోర్ట్ చేయబోతున్నాడు. దీంతో ప్రకాశ్ కుటుంబ సభ్యులు, గ్రామస్తులు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. ప్రకాశ్‌ను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని పలువురు పేర్కొన్నారు.